31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 01 నవంబర్ 2025 | పేజీలు : 8

### దేశ ఐక్యతకు మార్గదర్శకుడు

# సర్దార్ వల్లభాయ్ పటేల్

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 31 :** దేశ ఐక్యతకు మార్గదర్శకుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో భారత దేశ ఐక్యతకు ప్రతీకగా నిలిచిన సర్దార్ వల్లభభాయ్ పటేల్ జయంతి సందర్భం గా జాతీయ ఐక్యత దినోత్సవం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్

2లో

### శాంతి భద్రత పరిరక్షణకు

# కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి

◆రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 31 :** శాంతి భద్రత పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని, రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకొవాలని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని పోలీస్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశాన్ని ఎస్పీ అశోక్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేరాల నియంత్రణ, విచారణా వ్యవస్థను వేగవంతం చేయడం, పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించడం వంటి అంశాలపై విస్తృతంగా సమీక్షించారు. ప్రతి కేసు విచారణ నాణ్యతతో పాటు సాక్ష్యాధారాల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. పెండింగ్ కేసులను ప్రాధాన్యతగా తీసుకొని కోర్టుల్లో దోష నిరూపణ రేటును పెంచేలా కృషి చేయాలన్నారు. మహిళా భద్రత, మత్తుపదార్థాల నివారణ, చోరీలు వంటి అంశాలపై క్షుణ్ణంగా విశ్లేషించారు. ప్రతి స్టేషన్లో విజబుల్ పోలీసింగ్ పెంచాలని, ప్రజలతో సత్సంబంధాలు నెలకొల్పి నమ్మకం పెంచేలా ప్రవర్తించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రజల్లో అవగాహన కల్పించడంలో సైబర్ టీములు చురుకుగా పని చేయాలని సూచించారు. నేర నియంత్రణలో భాగంగా సొసైటీ పర్ పబ్లిక్ సేఫ్టీ లో బాగంగా ప్రతి పట్టణంలోని కాలనీల్లో, గ్రామాలలో, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేల ప్రజలకు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలన్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించారు. అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ, అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న యువతే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన

2లో

### తడిసిన ధాన్యాన్ని

# ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది



◆కలెక్టర్ సత్యప్రసాద్

**చురకలు ప్రతినిధి కోరుట్ల,అక్టోబర్ 31 :** మెంథా తుఫాను ప్రభావంతో జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణం గా నష్టపోయిన వరి పంటలను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ప్రత్యక్షంగా పరిశీలించారు. కోరుట్ల మండలం మోహన్ రావుపేట గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించిన కలెక్టర్,తుఫాను వల్ల తడిసిన ధాన్యం, నేలకొరిగిన పంట పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడిన కలెక్టర్ మొలకలు వచ్చినా, రంగు మారినా ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం.రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు అని హామీ ఇచ్చారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించిన కలెక్టర్, ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పాలని, ఇప్పటికే తడిసిన ధాన్యాన్ని సరిగా ఆరబెట్టాలని

2లో

# మహనీయుల జీవితం నేటి తరానికి ఆదర్శం

◆జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 31 :** మహనీయుల జీవితం నేటి తరానికి ఆదర్శమని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు. విప్లవాత్మక సంస్కరణలతో దేశాన్ని ప్రగతి పథంలో నడిపించిన భారతదేశ మాజీ ప్రధాని, భారతరత్న ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా జగిత్యాల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో ఆమె చిత్రపటానికి జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. భారతదేశాన్ని ఏకతాటిపైన నిలిపిన ధీశాలి, మాజీ ఉప ప్రధాని, ఉక్కు మనిషి, భారతరత్న సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న గరిబీ హటావో వంటి సంక్షేమ కార్యక్రమాలు, బ్యాంకుల జాతీయాకరణ వంటి ఆర్థిక సంస్కరణలు దేశ ఆర్థిక నిర్మాణంలో కీలక మలుపులు అయ్యాయన్నారు. 31 అక్టోబర్ 1984 లో ప్రాణత్యాగం చేసినా,ఆమె ఆలోచనలు,సేవలు, దేశాభిమానం మనలో నేటికీ జీవిస్తూనే ఉన్నాయన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా గాంధీ ఆశయాల సాధన కోసం కృషి చేస్తుందన్నారు. సర్దార్ వల్లభభాయి పటేల్ జాతినే ఐక్యం చేసిన మహానేత అని,భారత్ స్వాతంత్ర్యం పొందిన సమయంలో, దేశంలోని 562 సంస్థానాలు ఒకే జెండా కిందకి రావడం పటేల్తోనే సాధ్యం అయిందన్నారు. దేశఐక్యత కోసం ఆయన ధైర్యం,దృఢ నిశ్చయం, రాజకీయ పరిజ్ఞానం వల్లే జూనాగర్, హైదరాబాదు

2లో

# ఇందిరా గాంధీ జీవితం అందరికీ మార్గదర్శకం

◆దేశ సమగ్రతకు ప్రాణాలు అర్పించిన వీరవనిత

◆మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 31 :** భారతదేశ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జీవితం అందరికీ మార్గదర్శకమని, దేశ సమగ్రతకు ప్రాణాలు అర్పించిన వీరవనిత ఇందిరాగాంధీ అని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్లో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ వర్ధంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి జీవన్ రెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం అనంతరం దేశం కోసం, దేశ సమగ్రతను కాపాడేందుకు. ప్రాణాలు త్యాగం చేశారన్నారు. ఖలిస్తాన్ ఉగ్రవాదులను నిలువరించేందుకు చర్యలు చేపట్టి ప్రాణాలు పోగొట్టుకున్నారని, పాకిస్తాన్తో ముప్పు వాటిల్లకుండా ఇందిరా గాంధీ రాజ్యాంగ నీతితో పాకిస్తాన్ ను రెండు ముక్కలుగా చీల్చి,దేశంలో శాంతి నెలకొల్పారన్నారు. బ్యాంకులను జాతీయం చేసి,సామాన్యులకు అందుబాటులోకి తీసుకు వచ్చారని, దున్నే వాడిదే భూమి అని భూయాజ మాన్య హక్కులు కల్పించారని, ప్రతి గ్రామంలో భూమి సేకరించి, ఇల్లు నిర్మించినఘనత ఇందిరమ్మదేనన్నారు. ఇందిరమ్మ గృహ సముదాయం లేని గ్రామం లేదని, ఇందిరా గాంధీ అమ లు చేసిన పథకాలు నేటి ప్రభుత్వాల పథకాలకు బాటలు వేశాయని, కుల వృత్తులపై హక్కులు, ఆధిపత్యం కల్పించారని, తాగటానికి నీళ్లు లభించని ప్రాంతంలో శ్రీరామ్ ప్రాజెక్ట్ నిర్మించి, సస్య శ్యామలం చేశారన్నారు. పండించిన పంటలకు మద్దతు ధర కల్పించేందుకు భారత ఆహార సంస్థ ఏర్పాటు చేశారని, ఇందిరా గాంధీ, ఆలోచన విధానం, ఆదర్శనీయమ న్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరిధాన్య కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

**-ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (31) :** వరిదాన్య కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు అన్నారు. శుక్రవారం మండలం లోని యామాపూర్, ఫకీర్ కొండాపూర్ గ్రామాల లో ఐకెపి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి దాన్య



కొనుగోలు కేంద్రాలను మార్కెట్ కమిటీ చైర్మన్ బోరికం రాజు అదికారులు, స్థానిక నాయకుల తో కలిసి ప్రారంభించారు.ఈసందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ రైతులు వరిదాన్యం ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో పోసి గిట్టుబాటు ధర మొదటి రకం క్వింటాలుకు రుపాయలు దర 2320 పోందలన్నారు.ఈకార్య క్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి,ఐకెపి ఎపియం ఎ శంకర్,డైరెక్టర్లు శ్రీనివాస్,మాజీ ఎంపీపీ నెరెళ్ళ దేవేందర్,కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి,గంగాధర్ . కిసాన్ సెల్ ప్రెసిడెంట్ క్యాతం తిరుపతి రెడ్డి,గడ్డం శంకర్ రెడ్డి,తలరి అనంద్,ఎలేటి జనార్దన్,దశరథ్,పల్లె నాగేష్, మెత్కరి సత్యం గౌడ్, సిసిఎస్, వివోఎ లు ,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# నేరం చేస్తే శిక్ష తప్పదు

**-జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 31 :** కోర్టు కేసుల్లో నేరస్తులకు శిక్ష పడేలా చేయడం, శిక్షల శాతాన్ని పెంచడం ద్వారా సమాజంలో మంచి మార్పు తీసుకురావచ్చని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. శు క్రవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో కోర్టు కేసులకు సంబంధించిన కేసుల్లో నిందితులకు శిక్షలు పడేలా కృషి చేసిన పీపీ లను అభినందించి శాలువాలతో సన్మానించి ప్రశంస పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ




నిందితులకు శిక్షపడటంలో పోలీసులతో పాటు పబ్లిక్ ప్రాసిక్యూటర్ల కీలకపాత్రని, పోలీసు అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, సమన్వయంతో నేరస్తులకు ఖచ్చితంగా శిక్ష పడేవిధంగా కృషి చేయాలని సూచించారు. ప్రధాన కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడేలా కృషి చేసి శిక్షల శాతం పెరిగేలా పని చేయటం అభినందనీయమని అన్నారు. పోలీస్ అధికారులు న్యాయాధికారులతో సమన్వయం పాటిస్తూ నేరస్థులకు ఖచ్చితంగా శిక్ష పడే విధంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలని సూచించారు. పోక్సో, హత్య కేసులను ప్రధానమైనవిగా భావించి ముందుకు సాగాలని సూచించారు. ప్రస్తుత రోజుల్లో సాంకేతికత కీలకంగా మారిందని అన్ని కేసుల్లో సైంటిఫిక్ ఆధారాలు కచ్చితంగా జను చేయాలన్నారు. గడిచిన పది నెలల్లో 103 కేసుల్లో నిందితులుగా ఉన్న 124 మందికి జైలు శిక్షలు కోర్ట్ ద్వారా విధించడం జరిగిందని తెలిపారు. ఇందులో 21 మంది నిందితులకు జీవిత జీవిత ఖైదు, 6గురు నిందితులకు 20 సంవత్సరాల జైలు శిక్ష, 6గురు నిందితులకు 10 సంవత్సరాల జైలు శిక్ష లు విధించడం జరిగిందన్నారు. పలు కేసుల్లో నిందితులకు శిక్ష పడేవిధంగా కృషి చేసిన పీపీలు జె.మల్లికార్జున్, కె.మల్లేషం, చీటి రామకృష్ణరావు, బి.రాజేష్, జి.ప్రణయ్ ను సన్మానించి అభినందించారు. ఈ సమావేశంలో ఎస్పీ డిఎస్పీ వెంకటరమణ , సైబర్ క్రైమ్ డిఎస్పీ వెంకటరమణ, డిఎస్పీలు రఘు చందర్, రాములు, రంగారెడ్డి, పిపీలు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ ప్రవేశాలు

**-ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులకు నూతన వస్త్రాల అందచేత**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (31) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం లోని డబ్బా గ్రామంలో కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జి జువ్వాడి నర్సింగరావు ఆధ్వర్యంలో అక్టోబర్ 31 ఇందిరాగాంధీ వర్ధంతి పురస్కరించుకొని గ్రామంలో ఇటీవలే నూతనంగా ఇందిరమ్మ ఇల్లు పూర్తిచేసుకుని గృహప్రవేశం సైతం పూర్తి చేసుకొని ఉన్న లబ్ధిదారు రాలైన దాతర్ల వనిత- షరీఫ్ దంపతులకు, ఎర్దపూర్ తండాలో మాలావత్ సునీత దంపతులకు వారి గృహంలో శు క్రవారం మండల కాంగ్రెస్ నాయకులు వారికి బట్టలు పెట్టడం జరిగింది. ఈ



కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ బుస రాజేశ్వర్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు దుద్దుల లింగన్న ,యువ నాయకులు దేశెట్టి జీవన్, తెలు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# తనిఖీ కమిటీల పేరుతో ఉపాధ్యాయులను విద్యా బోధనకు దూరం చేయవద్దు

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 31 :** జిల్లాలోని ప్రభుత్వ, జిల్లాపరిషత్ పాఠశాలలో పర్యవేక్షణ పేరుతో ఉపాధ్యాయుల కమిటీలు వేసి దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 మంది ఉపాధ్యాయులను తనిఖీ కమిటీలు సభ్యులుగా వేసి విద్యా బోధనకు దూరం చేయడం సబబు కాదని సీఆర్టీయు బిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినిపెల్లి ఆనంద్ రావు, యాళ్ల అనుర్నాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల కొత్తవాడ గెజిటెడ్



ప్రధానోపాధ్యాయులు రంగు ప్రభాకర్ పదవి విరమణ సన్మాన మహోత్స వానికి ముఖ్య అతిథులుగా హాజరై వారిని సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జిల్లాలో 10 తనిఖీ కమిటీలు దాదాపు 54 మంది ఉపాధ్యాయులు విద్యా సంవత్సరం చివరి వరకు జిల్లా వ్యాప్తంగా తనిఖీలు చేసి వారు పనిచేసిన పాఠశాలకు దూరం కావడం వల్ల విద్యా బోధన కుంటుపడుతుందని, జిల్లాలో ఖాళీగా ఉన్న పర్యవేక్షణ అధికారి పోస్టులను భర్తీ చేసి తనిఖీలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు రాజ కిషన్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జగదీశ్వర్ రావు,తిరుపతి, ఉపాధ్యా యులు శోభన్, అనిత, వేణు గోపాల్, మహేందర్, రమేష్, అలీం, వాసు, తిరుపతి, అక్బర్, దివ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్,అక్టోబర్ 31 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో స్వాతంత్ర్య సమరయోధుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ 150 వ, జయంతి సందర్భంగా వెల్గటూర్ ఎస్సై ఉమా సాగర్ ఆధ్వర్యంలో రన్ ఫర్ యూనిటీ కార్యక్రమం లో భాగంగా 2,కె రన్ ఫర్ యూనిటీ కార్యక్రమా న్ని శు క్రవారం నిర్వహించారు. వెల్గటూర్ అంబేద్కర్ కూడలి నుండి రైతు వేదిక వరకు గ్రామ యువత, విద్యార్థులు నాయకు లు,పాత్రికేయులు పోలీసులతో కలిసి ర్యాలీలో పాల్గొని ఐక్యత ను చాటారు.కులమతాలకు అతీతంగా వల్లభాయ్ పటేల్ జయంతి పురస్కరించుకొని కేంద్ర ప్రభుత్వం ఐక్యత ర్యాలీ నిర్వహించడం హర్షనీయమని వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పోగొట్టుకున్న బ్యాగు అందజేత



**చురకలు విలేకరి,మెట్పల్లి, అక్టోబర్ 31 :** మెట్పల్లి బస్టాండ్ నుండి సిద్దిపేటకు వెళ్తున్న ఆర్టీసి బస్సులో శుక్రవారం పూదురు వద్ద దూస మంజుల అనే మహిళ బస్సు ఎక్కి కరీంనగర్ బస్టాండ్లో లో దిగిపోయి తనతో ఉన్న బ్యాగును బస్సులోనే మర్చిపోయింది.ఆ బ్యాగులో రూ. 47,800 నగదు, ఏటిఎం కార్డు, పలు పత్రాలు ఉన్నాయి.బస్సు కండక్టర్ కె.సత్తార్, డ్రైవర్ బి.మల్లేశంలు సిద్దిపేటలో బస్సు ఆగిన తర్వాత బ్యాగును గమనించి బ్యాగులోని ఆధార్ కార్డుతో ప్రయాణికురాలిని గుర్తించారు.శుక్రవారం డిపో మేనేజరుకు బ్యాగును అప్పగించగా మెట్పల్లి డిపోకు ప్రయాణికురాలు మంజులను పిలిపించి బ్యాగులోని నగదు,ఏటిఎం కార్డు,పత్రాలను అందించారు.మానవత్వం చాటుకున్న బస్సు కండక్టర్ కె.సత్తార్, డ్రైవర్ బి.మల్లేశంలకు ప్రయాణికురాలు మంజుల కృతజ్ఞతలు తెలిపింది.

# సర్దార్ వల్లభాయ్ పటేలు ఘన నివాళ్లు



**చురకలు విలేకరి, జగిత్యాల,అక్టోబర్ 31 :** భారత మాజీ ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను శుక్రవారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జగిత్యాల పట్టణంలోని కొత్త బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఎసిఎస్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి అక్కిన పెల్లి కాశీనాథం, చిట్ల గంగాధర్, జిల్లా కార్యదర్శి సింగం గంగాధర్, మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, నరేందుల శ్రీనివాస్, మ్యాదరి అశోక్, వేముల దేవరజం, బందారి మల్లికార్జున్, కొత్తకొండ బాలన్న, చంద రవీందర్ రావు,రాజేశ్వర్ రావు, ఎడమల వెంకన్న, బొందుకూరి శ్రీనివాస్, కృష్ణ, ప్రవీణ్, గాదాసు భూమన్న, సిరిపురం గంగారాం, మ్యాదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత

**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 31 :** భారతదేశం కోసం ప్రాణ త్యాగం చేసిన వీర వనిత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని బ్లాక్ కాంగ్రెస్,పట్టణ అధ్యక్షులు గోపి రాజిరెడ్డి,మ్యాకల రమేష్ అన్నారు.శుక్రవారం రాయికల్ పట్టణంలో గాంధీ చౌక్ వద్ద కాంగ్రెస్ పట్టణ, మండల, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు తరలివచ్చి ఇందిరా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధాని



ఇందిరాగాంధీ అని దేశం కోసం ప్రజల సౌకర్యార్థం 1969 లో బ్యాంకులను జాతీయకరణ చేసి జాతికి అంకితం చేశారన్నారు. నిరుపేదల కోసం రోటి.. కప్ డా...మకాన్ అనే నినాదంతో జాతీయ ఆహార భద్రతను తీసుకువచ్చిన ఘనత ఆమెకే దక్కుతుందన్నారు. గరీబ్ హఠావో అను నినాదంతో ముందుకు వెళ్లారన్నారని దేశ రక్షణ కోసం అణు భద్రతను తీసుకువచ్చిన ఆమె ధీర వనిత అని అన్నారు.దేశం కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమైనవని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుర్రం మహేందర్ గౌడ్,నాయకులు తంగేళ్ల రమేష్, ఎద్దండి భూమారెడ్డి,కొయ్యేడి మహిపాల్,దాసరి గంగాధర్,బాపురపు నర్సయ్య,బత్తిని భూమయ్య,షకీర్, శ్రీకాంత్,కొమ్ముల ఆది రెడ్డి, మోబిన్, రాకేష్ నాయక్,భూమా గౌడ్,తలారి రాజేష్,మండ రమేష్,సుధాకర్ రెడ్డి, గోపాల్,రాజారెడ్డి,మసూద్, రాజేందర్, గుండేటి ఆనందం,అశోక్, శివ,రాజేష్, సంతోష్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ డిపివో, ఎంపివోలపై చర్యలు తీసుకోవాలి

**-నిధుల దుర్వినియోగంపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**-ప్రజా క్షేత్రంలో విచారణ జరిపించాలి**

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 31 :** జగిత్యాల జిల్లా పూర్వ పంచాయతీ అధికారి చీకోటి మదన్ మోహన్ పై, బుగ్గారం మండల పంచాయతీ అధికారి షేక్ అఫ్జల్ మియా లపై చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షుడు చుక్క గంగారెడ్డి పెద్దనవేని రాగన్నలు జగిత్యాల జిల్లా కలెక్టర్‌కు,నూతన జిల్లా పంచాయతీ అధికారి రేవంత్ లకు పిర్యాదు చేశారు. శుక్రవారం వారు విలేఖరులతో మాట్లాడుతూ ఈ ఇద్దరు అధికారులు బుగ్గారం తాజా మాజీ సర్పంచ్ మూల సుమలత, ఆమె భర్త మూల శ్రీనివాస్ గౌడ్ లతో కుమ్మక్కై ఉద్దేశ్య పూర్వకంగా క్రిమినల్ కేసులు నమోదు చేయడం లేదన్నారు. బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం విషయంలో లోకాయుక్త న్యాయస్థానం నుండి వచ్చిన తీర్పును, జిల్లా కలెక్టర్ రెండు దఫాలుగా జారీ చేసిన ఉత్తర్వులను కూడా డిపివో, ఎంపివోలు బేఖాతర్ చేశారని పేర్కొన్నారు.కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయిన బుగ్గారం గ్రామ పంచాయతీ సమస్య పై ఈ ఇద్దరు అధికారులు ఎలాంటి విచారణ చేపట్టకుండా జిల్లా కలెక్టర్ కు, లోకాయుక్త న్యాయస్థానంకు, ప్రభుత్వానికి, రాష్ట్ర స్థాయి ఉన్నతాధికారులకు తప్పుడు సమాచారం అందజేసి కేసును ప్రక్కదారి పట్టిస్తున్నారని తెలిపారు. భారీగా అవినీతికి పాల్పడి బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం కేసును నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపించారు. అవినీతికి పాల్పడి అత్యంత విలువైన వారి విధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్నారని అన్నారు. పూర్వ డిపివో చీకోటి మదన్ మోహన్, ఎంపివో షేక్ అఫ్జల్ మియా లపై చట్టపరమైన, శాఖా పరమైన చర్యలు తీసుకొని బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై లోకాయుక్త న్యాయస్థానం ఆదేశాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రజా క్షేత్రంలో విచారణ జరిపించి బాధ్యులైన వారందరిని శిక్షించాలని జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్, నూతన డిపివో రేవంత్ లను చుక్క గంగారెడ్డి, పెద్దనవేని రాగన్నలు కోరారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలు విడనాడాలి

**-ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు**

**చురకలు ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 31 :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తక్షణం విడనాడాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు సంక్షేమ పథకాలు కాలరాసే విధంగా ప్రభుత్వాలు వ్యవహరిస్తే ప్రజా క్షేత్రంలో తీవ్ర ఉద్యమాలకు దిగుతామని ఆయన హెచ్చరించారు శుక్రవారం




కోరుట్లలో జరిగిన ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ వేడుకలు మున్సిపల్ మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా సుతారి రాములు మాట్లాడుతూ 1920అక్టోబర్ 31న బొంబాయిలో ఏఐటీయూసీ స్థాపించబడింది ఆ రోజునుండి నేటి వరకు సంఘటిత అసంఘటిత రంగ కార్మికుల వేతనాలు సంక్షేమం హక్కుల కోసం ఈ సంస్థ అహర్నిశలు పోరాడుతోంది అన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు కార్మిక సంక్షేమాన్ని పక్కన పెట్టి పెట్టుబడిదారులకు అనుకూలంగా చట్టాలు రూపొందిస్తున్నాయని ఇది ప్రమాదకరమని ఆయన విమర్శించారు కార్మికుల హక్కుల పరిరక్షణకు ఏఐటీయూసీ ముందుండి మరిన్ని ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి. ముక్రం ఉపాధ్యక్షులు వెన్న మహేష్ మునుగోరి హనుమంతు చొప్పరి గంగాధర్ అంకుష్ సరస్వతి రాధా తదితరులు పాల్గొన్నారు కార్యక్రమానికి ముందు ఏఐటీయూసీ జెండాను ఘనంగా ఎగురవేశారు.

# పదవీ విరమణ పొందిన కార్మికునికి సన్మానం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 31 :** పదవీ విరమణ పొందిన సింగరేణి కార్మికునికి శుక్రవారం ఘన సన్మానం నిర్వహించారు. మోతుకూరి వెంకటేశ్వర్లు ఇ పి ఎలెక్ట్రిషన్ ఆర్.జి త్రీ పరిధిలోని ఓసిపి- 2,సింగరేణి కంపనీ లో సుదీర్ఘంగా 35 సంవత్సరాలు కార్మికునిగా పనిచేశారు. యాజమాన్యం ఆదేశాల మేరకు క్రమశిక్షణ, అంకిత భావంతో పని చేసి సింగరేణి కంపని అభివృద్ధి లో భాగస్వాములు కావడం



జరిగింది.కాలి సమయములో తోటి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సేవా చేయడమే కాకుండ ఆధ్యాత్మికగా కూడా అనేక కార్యక్రమాలలో పాల్గొని అధికారులు,కార్మికులు మరియు సహచర సమీప కుటుంబాల మన్ననలు పొంది పదవీవిరమణ పొందారు. ఈ సందర్భంగా సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు గౌతం శంకరయ్య ఆధ్వర్యం లో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోతుకూరి వెంకటేశ్వర్లు భార్య పిల్లలతో కుటుంబ సభ్యులతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆయన భగవంతుని వేడుకోవడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి ఆల్ రిటైర్మెంట్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాద్యకులు అధ్యక్షుడు వేగోలపు మల్లయ్య జా యింట్ సెక్రటరీ తోట మొండయ్య జనరల్ సెక్రటరీ పట్నం సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఎల్వోసీ అందించిన ఎమ్మెల్యే



**చురకలు విలేకరి,జగిత్యాల,అక్టోబర్ 31 :** జగిత్యాల రూరల్ మండలంలోని అంతర్గాం గ్రామానికి చెందిన గాదె రాజన్న భార్య గాదె రాజవ్వ మోకాలి శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని స్థానిక నాయకులు జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ సీఎం సహాయనిధి నుండి రూ. 1 లక్ష 50వేల ఎల్వోసిని మంజూరు చేయించి శుక్రవారం గాదె రాజన్న కుటుంబసభ్యులకు అందించారు.ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు గాదె రాజన్న కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు గంగన్న, గాదె రాజన్న, ఏనుగుల రాజు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఐక్యత దినోత్సవం




**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (31) :** సర్దార్ వల్ల భాయ్ పటేల్ జయంతి సందర్భంగా ఇబ్రహింపట్నం మండల కేంద్రంలో ఎస్ఐ అనిల్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించిన తక్కువ కాలంలోనే ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాలతో సమానంగా భారత్ ఉండటానికి పటేల్ చేసిన కృషి ఎంతో ఉందన్నారు.పోలీసులు, గ్రామస్తులు,యువకులు కలిసి 'రన్ ఫర్ యూనిటీ' ర్యాలీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కుల మతాలకతీతంగా ఐక్యంగా ఉండాలి



**చురకలు విలేకరి,రాయికల్,అక్టోబర్ 31 :** ప్రజలందరూ కుల మతాలకతీతంగా ఐక్యంగా ఉండాలని ఏఎస్ఐ దేవేందర్ నాయక్ అన్నారు. జాతీయ ఐక్యత దినోత్సవం,పోలీస్ అమరవీరుల వారోత్సవాలు పురస్కరించుకొని రాయికల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని శివాజీ బొమ్మ నుండి గాంధీ విగ్రహం,అంగడి బజార్ మీదుగా పోలీసులు,వాకర్స్,యువకులు టూకే రన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ ఐక్యత దినోత్సవం ఉద్దేశం ప్రజలందరూ కులమత భేదాలు లేకుండా ఐక్యతతో, సోదరభావంతో జీవించాలని కోరడమేనని పేర్కొన్నారు.యువత చెడు మార్గాల వైపు ఆకర్షితులు కాకుండా సమాజానికి ఉపయోగపడే మంచి మార్గాన్ని ఎంచుకోవాలని ఆయన సూచించారు. అమరవీరుల వారోత్సవాలు శనివారంతో ముగియనున్న నేపథ్యంలో సేవ కార్యక్రమంలో చేపట్టాలన్నారు.టూకె రన్ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రామన్న,క్రాంతి,తిరుపతి,భుజంగా రావు, లింగారెడ్డి, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పొన్నం రమేష్, బొంగోని భూమా గౌడ్,ముక్కెర శేఖర్,శ్రీనివాస్,రవి, వేణు,గంగాధర్,భూషణం,మనోహర్, తోపారపు రవీందర్,బత్తిని భూమయ్య,భోగ రాజేశం,మచ్చ శేఖర్,రత్నాకర్,దేవ రాజం,యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినులకు షీ టీం పై అవగాహన అవసరం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 31 :** విద్యార్థులకు షీ టీం పై అవగాహన ఎంతైనా అవసరం ఉందని షీ టీం ఇన్చార్జి ఎస్ఐ లావణ్య అన్నారు.రామగుండం సి.పి ఆదేశాల మేరకు, పెద్దపెల్లి, నిమ్మలపల్లిలోని పల్లవి మోడల్ స్కూల్ విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది.అందులో భాగంగా షీ టీం ఇంచార్జి ఎస్ఐ లావణ్య మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, ఎవరైనా చెడుగా మాట్లాడిన, ప్రవర్తించిన తల్లిదండ్రులకు చెప్పాలని, మరియు వాటి నుంచి ఎలా బయట పడటం పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మహిళల రక్షణ కోసం




ప్రతి రోజు బస్టాండ్ మరియు ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీ టీం నిరంతరంగా ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 6303923700 నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని, సోషల్ మీడియా ప్రభావం వలన జరిగే ఇన్సిడెన్స్ గురించి, తల్లి దండ్రులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు.ఈ కార్యక్రమం లో షీ టీమ్ సభ్యులు మౌనిక, సురేష్, స్నేహలత మరియు భరోసా సపోర్టర్ సింధు మరియు కరస్పండెంట్ శోభ రాణి , ప్రిన్సిపాల్ వాణి మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# పేద ప్రజలను ఆదుకోవడం మహాపుణ్యం

**-లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి**

**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 31 :** పేద ప్రజలను ఆదుకోవడం మహాపుణ్యం అని లైన్స్ క్లబ్ అధ్యక్షుడు మేకల మారుతి అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ ఆధ్వర్యంలో,అర్జీ త్రి ఏరియా ఓసిపి మైన్లో ఈపి ఆపరేటర్గా పని చేస్తున్న పాల కృష్ణమూర్తి కుమార్తె వంశీప్రియ పుట్టినరోజు సందర్భంగా నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కల్వచర్ల గ్రామంలో కూలి



చేస్తూ తన చిన్న కూతురితో జీవనం సాగిస్తున్న నిరుపేద మహిళా కుటుంబానికి అవసరమైన నిత్యావసర వస్తువులు పాల కృష్ణమూర్తి గారి చేతుల మీదుగా అందజేయడం జరిగింది. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ లయన్ మేకల మారుతి యాదవ్, డైరెక్టర్ మాజీ జడ్పీటీసీ గంట వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ అంటే కేవలం సేవా సంస్థ మాత్రమే కాదు, మనుషుల పట్ల ప్రేమ, సహాయం చేయాలనే మనసు కలిసిన కుటుంబం. ఎవరికైనా చిన్న సహాయం చేసినా, అది పెద్ద మార్పుకు కారణం అవుతుంది అన్ని నమ్ముతాము అని చెప్పారు. అలాగే వంశీప్రియ గారికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కొట్టే స్వామి, బిరుదు లక్ష్మణ్, రెండ్ల గోపాల్, అనవేన శ్రీనివాస్, రెండ్ల బాపు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగ విరమణ పొందిన క్రీడాకారుడు

# కిరణ్ క్రిస్టోఫర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 31 :** సింగరేణి ఆర్జి-2 ఏరియా వర్క్‌షాప్‌లో జనరల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తూ శుక్రవారం ఉద్యోగ విరమణ పొందిన కోల్ ఇండియా స్థాయి క్రికెట్, ఫుట్‌బాల్ క్రీడాకారుడు జూపాక కిరణ్ క్రిస్టోఫర్‌ను సింగరేణి క్రీడాకారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆర్జి-2 ఏరియా వర్క్‌షాప్‌లో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి వివిధ ఏరియాలకు చెందిన సింగరేణి క్రీడాకారులు హాజరై,కిరణ్ క్రిస్టోఫర్-నళిని దంపతులను పూలమాలలు,శాలువాలతో ఘనంగా సన్మానించి,జ్ఞాపికలు బహూకరించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కిరణ్ ఒక మంచి ఉద్యోగి,పూర్తిస్థాయి నైపుణ్యం కలిగిన క్రీడాకారుడని కొనియాడారు. పలు స్థాయి పోటీలలో పాల్గొని సింగరేణికి విశిష్ట గౌరవం తీసుకు వచ్చారని పేర్కొన్నారు.ఇంకా ఈ కార్యక్రమంలో క్రీడాకారులు ముకేష్ కుమార్,అసిఫ్ యాసిన్,కెఎల్ఎన్ ప్రసాద్,కుశనపల్లి శంకర్,ఆరె శ్రీనివాస్, బుర్ర దేవేందర్ గౌడ్,అల్లం రమేష్, పాముల శేషగిరి,గంధం శ్రీనివాస్, దగ్గుల శ్రీనివాస్, నరసింహారెడ్డి, చంద్రపాల్, తాండూరి సత్యనారాయణ, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# బసంత్ నగర్‌లో 2కె రన్



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 31 :** బసంత్ నగర్ పోలీసుల ఆధ్వర్యంలో 2 కె రన్.... ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భాన్ని పురస్కరించుకొని బసంత నగర్ ఎస్ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో ధర్మారం క్రాస్ రోడ్ నుండి కురుమపల్లి ఎయిర్పోర్ట్ వరకు రెండు కిలోమీటర్ల పరుగు నిర్వహించారు... పాలకుర్తి మండలం లోని కన్నాల. బసంత్ నగర్. జీడి నగర్. రాజీవ్ తండా. పుట్నూరు .. గ్రామాలకు చెందిన యువకులు.. మరియు నాయకులు పరుగు పందెంలో పాల్గొన్నారు.... పాలకుర్తి మాజీ ఎంపీపీ గంగాధర్ రమేష్ .. కన్నాల మాజీ ఎంపీటీసీ దేవి లక్ష్మి నరసయ్య. బామ్లా నాయక్ తండ సర్పంచ్ రాజు నాయక్.. యూత్ కాంగ్రెస్ నాయకులు శ్రావణ్... వెంకటేష్.. అంజి నాయక్.. సమ్మయ్య.. రాజు.. రాజేశం.. దేవి రోహిత్.. దేవి రితిక్.. తదితరులు పాల్గొన్నారు.ఎస్సై శ్రీధర్ మాట్లాడుతూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని మనం కూడా శారీరకంగా దృఢంగా ఉండాలని. మానసికంగా.. ఉత్సాహంగా ఉండడానికి ప్రతి ఒక్కరూ రోజు దినచర్యలో భాగంగా రన్నింగ్ మరియు వాకింగ్ చేయాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని యువతకు పిలుపునిచ్చారు... ఎస్సై కానిస్టేబుల్ మహిళా కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న గోదావరి హారతి



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 31 :** నవంబర్ మూడున గోదావరి హారతి నిర్వహించడం జరుగుతుందని క్యాతం వెంకటరమణ తెలిపారు.గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో తేదీ 3 సోమవారం రోజున సాయంత్రం 5 గంటలకు లోక కళ్యాణార్థం నిర్వహించబోవు గోదావరి మహా హారతి కార్యక్రమానికి సంబంధించిన కరపత్రం ఈరోజు గోదావరి హారతి ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయ ప్రాంగణంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా గోదావరి హారతి ఉత్సవ సమితి రాష్ట్ర కార్యదర్శి క్యాతం వెంకటరమణ మాట్లాడుతూ కార్తీక మాసం శివ కేశవులు ఇద్దరికీ ప్రీతి పాత్రమైన మాసం అని ఈ మాసంలో నదిలో దీపారాధన చేయడం వలన మహిళలు సౌభాగ్యవంతులుగా నిండు నూరేళ్లు వర్ధిల్లుతారని, సకల సంపదలు అష్ట ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని సుఖసంతోషాలతో ఆ ప్రాంతమంతా హారడి విల్లుతుందని అందుకని లోక కళ్యాణార్థం నిర్వహించే ఈ నది హారతుల కార్యక్రమంలో పరిసర ప్రాంతాల ప్రజలు భక్తులు,హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని గోదావరి మాత ఆశీస్సులు పొందగలరని కోరారు.ఈ కార్యక్రమంలో క్యాతం వెంకటరమణ తో పాటు కొత్త శ్రీనివాస్ గుప్తా, రావుల సతీష్ బత్తుల సత్యనారాయణ, మేడగొని రాజమౌళి గౌడ్, బోట్ల ఆంజనేయులు, గర్రెపల్లి వెంకటేశ్వర్లు, నామని నగేష్, బోయిని నారాయణ, నాంపల్లి రమేష్, మురళి, నారమల్ల కృష్ణ, వంగల తిరుమలేష్ , ఇసంపెల్లి కొమురయ్య,గుడ్ల గురువేష్, కొమరవెల్లి హరీష్ కుమ్మరి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## జుల్ఫికర్ అహ్మద్ మృతి కాంగ్రెస్‌కు తీరని లోటు

**-రాష్ట్ర మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి**



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ అక్టోబర్ 31 :** కాంగ్రెస్ నేత జుల్ఫికర్ అహ్మద్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటనీ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. చెన్నూరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ జల్పేకర్ అహ్మద్ మృతి చెందిన వార్త మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి తెలుసుకొని శుక్రవారం హైదరాబాద్ రెడ్ హిల్స్లోని జుల్ఫిషర్ అహ్మద్ నివాసానికి వెళ్లి ఆయన పార్థివ దేహానికి నివాళులు అర్పించారు.జుల్ఫికర్ అహ్మద్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.జుల్ఫేకార్ అలీ అహ్మద్ మృతి చెన్నూరు నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మంచి నాయకున్ని కోల్పోయిందని వివేక్ పేర్కొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరానికి సహకరించాలి

**-ఇబ్రహీంపట్నం విద్యుత్ శాఖ ఇంజనీర్ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (31) :** విద్యుత్ సరఫరాలో అంతరానికి సహకరించాలని జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం విధ్యుత్‌శాఖ ఇంజనీర్ సతిష్ అన్నారు.శుక్రవారం ఎఇ మాట్లాడుతు 132/33 కెవి గోధుర్ పెద్ద సబ్ స్టేషన్ నుండి ఇబ్రహీంపట్నం ,వర్షకొండ, ఎర్దండి సబిస్టెషన్‌కీ వచ్చే 33 కెవి ఇబ్రహీం పట్నం ఫీడర్‌లో శనివారం చెట్ల కొమ్మలు కొట్టడం కొరకు, ఉదయం 09 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడును. కావున ఇబ్రహీంపట్నం, వర్షకొండ, కేశాపూర్, కోజన్ కోతుర్, కోమటికొండపూర్,ఎర్దండి గ్రామాల పరిధిలో గల విద్యుత్ వినియోగదారులు సహరించాలని ఎఇ కోరారు.

# పరమ భాగవతోత్తముడు అంబరీషుడు

## -ఆధ్యాత్మిక ప్రాసంగికులు డాక్టర్ సంగన భట్ల

రామ కిష్టయ్య సంగన భట్ల

భక్తి, శ్రద్ధ, విధేయతతో పరమ భాగవతోత్తముడు అంబరీషుడు శాప విముక్తుడై మరణాన్ని జయించిన ఘట్టం.భగవంతుడి భక్తిని ఎలా ఆచరించాలి అన్న సందేశాన్ని అందిస్తుందని ప్రముఖ సంస్కృతాంధ్ర పండితులు, కవి, రచయిత, నటులు, చారిత్రక పరిశోధకులు,నాటక దర్శకులు,విశ్రాంత ప్రాచార్యులు, ఆధ్యాత్మిక ప్రాసంగికులు, విశేషించి పురాణ ప్రవచకులు, బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ సంగన భట్ల నర్సయ్య ఉద్ఘాటించారు.ధర్మపురి క్షేత్రంలో శ్రీ శారదా మహిళా మండలి ఆధ్వర్యంలో ... మండలి భవనంలో నిర్వహిస్తున్న కార్తీక పురాణ సప్తాహ కార్యక్రమంలో స్కాంద పురాణ అంతర్గతకార్తిక మాస మహాత్మ్యం పురాణ ప్రవచనం గావించారు. ఈ సందర్భంగా శుక్ర



వారం స్కాంద పురాణం అంతర్గత కార్తిక మహాత్మ్యం పురాణ ప్రవచనం గావిస్తూ అంబరీష ఉపాఖ్యాన అంశాలను వివరించారు.అంబరీష మహారాజు కథ స్కంద పురాణంలోని కార్తీక మాసం సంబందిత కథలలో ముఖ్యమైనదన్నారు.అంబరీష మహారాజు ఎంతో భక్తిశ్రద్ధల తో వైష్ణవ భక్తుడిగా, శ్రీమహావిష్ణువు పట్ల పరమ భక్తిని కలిగి ఉండేవాడని, తన భార్యతో సహా ద్వాదశి రోజున కృష్ణ పక్షంలో ఏకాదశి వ్రతం ఆచరించాడన్నారు.ఈ వ్రతాన్ని ఎంతో నియమం,నియతంగా పాటిం చాడని,అంతేకాక,ద్వాదశి రోజు పరమ సంతోషంగా ప్రసాదం స్వీకరించేందుకు సిద్ధమయ్యాడని,ఆ సమయంలో ఆయన ఇంటికి దుర్వాస మహర్షి విచ్చేసిన సందర్భాన్ని వివరించారు.అంబరీషుడు దుర్వాస మహర్షిని గౌరవంతో ఆహ్వానించి,ఆయనకు ఆహారం ఏర్పాటు చేయగా,దుర్వాసుడు తపస్కార్యాలకు వెళ్లి తిరిగి రాకముందే ద్వాదశి సమయం అయిపోతుందనే భయంతో అంబరీషుడు స్వల్ప మాత్రలో జలమును స్వీకరించి వ్రతాన్ని ముగించాడన్నారు. దుర్వాసుడు తిరిగి వచ్చి జరిగింది తెలుసుకుని, కోపంతో అంబరీష మహారాజును శపించాడన్నారు. అంబరీషుడు మహా విష్ణువు ధ్యానంలో లీనమై ఉండగా...దుర్వాసుని హృదయం లో నిల్చిన విష్ణువు... దుర్వాసుని శాపాలను అన్నింటిని స్వీకరించాడని, దాని ఫలితమే దశావతారాల ఆవిర్భావమని వివరించారు. అంబరీషుడు భగవంతుని ఆశ్రయంతో శాపాన్ని తెలుసు కోలేని స్థితిలో... శాపం ఎలాంటి విపత్తు కలిగించ కూడదని మహావిష్ణువు ఆగ్రహంతో దుర్వాసుని కోసం సుదర్శన చక్రాన్ని పంపి రక్షించిన నేపథ్యాన్ని సోదాహరణంగా వివరించారు. మహిళా మండలి అధ్యక్ష కార్యదర్శులు మధ్వాచారి విజయలక్ష్మి, బావి శోభ నిర్వహణలో, సభ్యుల సహకాంతో కార్యక్రమం జరిగింది.

# అప్పుల బాధతో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య



**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 31 :** అప్పుల బాద తాళలేక వ్యక్తి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చిట్టాపూర్ గ్రామానికి చెందిన ఏనుగు ప్రతాప్ రెడ్డి (38) అనే వ్యక్తి జీవనోపాధి కోసం గల్ఫ్ దేశానికి వెళ్లి వస్తున్నాడు. గల్ఫ్ దేశానికి వెళ్లడానికి చేసిన అప్పుడు సుమారు రూ.5లక్షలు కావడంతో అప్పులు ఎలా తీర్చాలో తెలియక మద్యానికి బానిసై మనస్థాపానికి గురై ఇంటి బయట ఉన్న రేకుల షెడ్డుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బార్య ఏనుగు వర్ష ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కె రాజు తెలిపారు.

# ఉరి వేసుకొని బాలిక ఆత్మహత్య

**చురకలు విలేకరి, ఎండపల్లి, అక్టోబర్ 31 :** ఎండపల్లి మండలం కొండాపూర్ గ్రామానికి చెందిన 15 ఏళ్ల బాలిక వేనంక సహస్ర ఇంట్లో ఊరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. సహస్ర కుమ్మరిపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. గత నెలలో ముక్కు సమస్యతో జగిత్యాల ఆసుపత్రిలో సర్జరీ చేయించుకుంది, ఇటీవల నొప్పి



ఎక్కువ కావడంతో విద్యాలయం నుండి ఇంటికి వచ్చింది. అక్టోబర్ 30న ఉదయం తండ్రి రవి, పిన్నతల్లి పనుల నిమిత్తం బయటకు వెళ్లగా, మధ్యాహ్నం సమయంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న సహస్ర చీరతో ఉరివేసుకుని మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతురాలి అమ్మమ్మ పోరండ్ల సుగుణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వెల్గటూర్ ఎస్ఐ ఆర్. ఉమాసాగర్ తెలిపారు.

# కన్నుల పండుగగా శ్రీ రుక్మిణి శ్రీకృష్ణుని కళ్యాణం

## -శుక్రవారంతో ముగిసిన సత్సంగ సదనం 65వ వార్షికోత్సవ వేడుకలు -బ్రహ్మశ్రీ డా" గర్రెపల్లి మహేశ్వర శర్మ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 31 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సత్సంగసదనంలో 65 వార్షికోత్సవ వేడుకలు శుక్రవారంతో ముగిశాయి.శ్రీ రుక్మిణి శ్రీకృష్ణ కళ్యాణం కన్నుల పండుగగా జరిగింది.ఈనెల 24వ తేదీన వేడుకలను సత్సంగ సదనం శ్రీ శ్రీ శ్రీ సరస్వతి గోవిందా రాజు చారి ట్రబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి ప్రారంభించారు.బ్రహ్మశ్రీ




మల్లాది చంద్ర శేఖర శాస్త్రి గారి ప్రియ శిష్యులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర్ శర్మ గారిచే శ్రీ జగద్గురు శ్రీ శృంగేరి శారదా పీఠాధీశ్వరుల దివ్య ఆశీస్సులతో శ్రీమద్భాగవత సప్తహ జ్ఞాన యజ్ఞంలో భాగంగా ఆధ్యాత్మిక కార్యక్ర మాలను కళ్ళకు కట్టినట్లు భక్తులకు బోధించారు.ప్రతినిత్యం ఉదయం ఆరు గంటల నుండి 8గంటల వరకు ప్రభాతభేరి గీతా పారాయణం సూర్య నమస్కారములు సాయంత్రం ఏడు గంటల నుండి రాత్రి 8 గంటల వరకు భగవద్గీత ఉపన్యాసాలు ప్రబోధములు సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి భక్తులకు బోధించారు.చివరి రోజైన శుక్రవారం బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ గారిని సత్సంగ సదనం అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి కార్యదర్శి శ్రీనివాసు గుప్తా ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ సత్సంగ సదనము నిర్వాహకులు భూపతి సారు, భక్త సంఘం ప్రతినిధులు బ్రహ్మశ్రీ రఘురాం శర్మ బ్రహ్మశ్రీ రాచర్ల దయానంద శర్మ, భక్త సంఘం ప్రతినిధులురామ్ రెడ్డి సార్, గుండం రాజు రెడ్డి అనంత రెడ్డి కిషన్ రెడ్డి, నారాయణరెడ్డి ద్యాప దేవయ్య యాదవ్, గంప నాగేంద్రం గుప్తా బొమ్మ కంటి రాజయ్య గుప్తా , నగుబోతు లక్ష్మీనారాయణ గుప్తా రాము గుప్తా, దుబ్బ విశ్వనాథం గుప్తా, అంజక్క ఇందిరా రాణి , బండారి బాలెడ్డి,నంది కిషన్ మేగి నరసయ్య, గన్న పద్మారెడ్డి,బండ లింగంపల్లి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కరపత్రాలను ఆవిష్కరించిన శివ పరాశక్తి పీఠం

# పీఠంపీఠాధిపతి శ్రీ శ్రీ మనోహర రాజు గురూజీ

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 31 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల బొప్పాపూర్ గ్రామంలోని శివపరా శక్తి పీఠం పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ మనోహర రాజు గురూజీ ఆధ్వర్యంలో నవంబర్ 12న మహా చండీయాగం రుద్ర హెూమం నిర్వహిస్తున్నట్లు కరపత్రాలను శు క్రవారం గంభీరావుపేట మాజీ జెడ్పిటిసి సభ్యులు మల్లు గారి నర్సా గౌడ్ కు అందజేశారు.శివపరాశక్తి పీఠం ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఈ కార్యంలో భక్త మహాశయులందరూ పాల్గొని శ్రీ



పార్వతీ పరమేశ్వరుల యొక్క అనుగ్రహాన్ని పొందాలని పీఠాధిపతి పిలుపునిచ్చారు.ఉదయం 6 గంటలకు గణపతి పూజ, చండీ మహాదేవత అవాహిత పూజా ఉదయం తొమ్మిది గంటలకు గురుపూజ ఉదయం 10 గంటలకు చండీ మహాయాగం ప్రారంభం మధ్యాహ్నం 12 గంటలకు శివుడికి రుద్రాభిషేకం మధ్యాహ్నం ఒకటిన్నర గంటలకు పూర్ణాహుతి తీర్థప్రసాద ఆశీర్వచనం అన్న ప్రసాదం వితరణ కార్యక్రమం ఉంటుంది.ఈ కార్యక్రమంలో పాల్గొని శ్రీ పార్వతీ పరమేశ్వరుల యొక్క సంపూర్ణ అనుగ్రహాన్ని పొందాలని మనోహర్ రాజు గురూజీ పిలుపునిచ్చారు. కరపత్రుల ఆవిష్కరణ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు కాసుల శ్రీనివాస్ రాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి, బిజెపి పార్టీనాయకులు కంచర్ల పరుశు రాములు చంద్రారెడ్డి , అనుష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# కోరుట్ల పోలీసుల ఆధ్వర్యంలో 2కె రన్




**చురకలు ప్రతినిధి, కోరుట్ల అక్టోబర్ 31 :** సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఏక్తా దివస్‌లో భాగంగా కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిధిలో 2కె రన్‌ను శుక్రవారం నిర్వహించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు, యువకులు పాల్గొన్నారు.స్టాచ్యూ ఆఫ్ యూనిటీ స్ఫూర్తితో భారత ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఐరన్ మ్యాన్ ఆఫ్ ఇండియా సర్దార్ వల్లభభాయ్ పటేల్‌ను స్మరించుకుంటూ రన్ ఫర్ యూనిటీ ను నిర్వహించారు.2కె రన్ కోరుట్లలోని మురళీకృష్ణ ఆలయం వద్ద ప్రారంభమై నంది టెంపుల్ వద్ద ముగిసింది. ఈ సందర్భంగా సుమారు 120 మంది టి ఎస్ ఆర్ డబ్ల్యూ ఎస్ విద్యార్థులు, స్థానిక యువత ఉత్సాహంగా పాల్గొన్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ యువతలో దేశభక్తి, జాతీయ ఐక్యత భావం పెంపొందేలా ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయుక్తమని తెలిపారు. పోలీసు అధికారులు, విద్యార్థులు, స్థానిక ప్రజలు పాల్గొనడంతో రాష్ట్రీయ ఏక్తా దివస్‌ను ఘనంగా జరుపుకున్నారు.

# కల్వల ప్రాజెక్ట్ మత్తడితో పాటు నిర్మాణం చేపట్టాలి

**-రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టు నిర్లక్ష్యం చేయడం సిగ్గుచేటు**

**-జాగృతి అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత**



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 31 :** జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత జాగృతి జన బాట పర్యటన భాగంగా శుక్రవారం శంకర పట్నం మండలం కల్వల ప్రాజెక్ట్ ను రైతులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాలు గడుస్తున్న ఇంత వరకు ప్రాజెక్టు మత్తడి పనులు పూర్తి చేయలేదు. 70కోట్ల మంజూరు. చేసిన ప్రాజెక్టు పనులు పూర్తి మొదలు పెట్టకపోవడం సిగ్గుచేటు అని అన్నారు. శంకరపట్నం ఎమ్మెల్యే చొరవ చూపడం లేదు. హుజురాబాద్ ఎమ్మెల్యే తో పాటు శంకరపట్నం ఎమ్మెల్యే ఇద్దరు కలిసి రైతులు కోసం ప్రాజెక్టు నిర్మాణం చేపడితే ఎంతో ఉపయోగం ఉంటుందని అన్నారు. ప్రభుత్వ ఇప్పటికైనా రైతులకు ఉపయోగపడే ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలని కోరారు. కల్వల ప్రాజెక్ట్ కింద ఆయకట్టు 6వేల ఎకరాలకు నీరు అందించే ప్రాజెక్ట్ నిర్మాణం తొందర పట్టాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. ముదిరాజ్ కుటుంబాలను నిర్మాణం చేపట్టి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. స్థానిక ఎంపీ బండి సంజయ్ రాష్ట్ర ప్రభుత్వంతో మాట్లాడి ప్రాజెక్ట్ నిర్మాణానికి సహకారం అందించాలని కోరారు. కేంద్ర సహాయక మంత్రి ఎంపీ బండి సంజయ్ కేంద్రంతో మాట్లాడి ఈ ప్రాంత రైతులకు నష్టపరిహారం అందించే విధంగా చొరవ చూపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాగృతి నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మహిమాన్వితాలు... పంచ పర్వాలు

**రామ కిష్టయ్య సంగన భట్ల...**

కార్తీకమాసం అన్ని మాసములలో, అత్యంత పవిత్రమైనదిగా భావించ బడుతున్నది. 'న కార్తీక సమో మాసః' అని అత్రి మహాముని వచనము. కార్తీక మాసంతో సమానమైన మాసం లేదని అర్థం. కార్తీక మాసంలో చేయదగిన పుణ్య కార్యక్రమాలలో నదీ స్నానం, ఉపవాసం, పురాణ పఠనం, ఆధ్యాత్మిక అంశాల శ్రవణం,దీపారాధనం, దీప దానం,తులసిమాల ధారణం, సాలగ్రామ పూజ,దైవ పూజ, వనభోజనం మున్నగునవి. కాగా వీటిలో విశేష పుణ్య ఫలాలను ఇచ్చేది కార్తీక స్నానం.జ్యోతిష శాస్త్ర ప్రకారం ప్రతి మాస నిర్ణయము ఆ మాసంలో పౌర్ణిమ రోజున వచ్చే నక్షత్రం ఆధారంగా చేయబడుతుంది.. "చంద్రుడు పౌర్ణిమ రోజున కృత్తికా నక్షత్రములో సంచరించే మాసం కార్తీక మాసం".అంబా దులా నితంతీ చ,అభ్రయంతి తథైవ చ, వర్షయంతి చపుణికా,షడ్ ఏతే కృత్తికా స్మృతా...అంబా,దులా,నితంతీ, అభ్రయంతీ, వర్షయంతీ, చపూణికా అనే పేర్లతో పిలవబడే షట్కృత్తికలు కార్తీక మాస మునకు అధిపతులు. కృత్తికా నక్షత్రము కృత్తికలకు అధిష్టానము, అగ్ని స్వరూపము.



అశ్విన్యాది 27 నక్షత్రములు దేవతలకు ఇంద్రియ ములుగా చెప్పబడ్డాయి. 'నక్షత్రం దేవమింద్రియం అని శృతి వచనం. వాటిలో అతి ముఖ్యమైన తేజస్సును దేవతలకు అందించే నక్షత్రం కృత్తికా.అట్టి కృత్తికా నక్షత్రముతో కూడిన పౌర్ణిమాస్య కలిగిన ఈ మాసము కార్తీక మాసముగా,విశేష పుణ్య ఫలదముగా చెప్ప బడింది. చాంద్రమాన రీత్యా ఎనిమిదవ మాసమైన కార్తీకమునకు ఒక విశేష స్థానము కలదు. శరదృతువు ఉత్తర భాగములో వచ్చే కార్తీక మాసము నెల రోజులు పర్వ దినాలుగానే భావిస్తారు. ప్రత్యేకించి కార్తీక శుక్ల ఏకాదశి నుండి పౌర్ణమి వరకు "పంచ పర్వాలుగా" భావించ బడతాయి. కార్తీక శుద్ధ ఏకాదశి – ఉత్థాన ఏకాదశి ప్రత్యేకత ననుసరించి, ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ద్వాదశి వరకు గల నాలుగు మాసములు చాతుర్మాస్య వ్రతముగా చెప్పబడు చున్నవి. మహా విష్ణువు ఆషాడ శుద్ధ ఏకాదశి మొదలు కార్తీక శుద్ధ ఏకాదశి వరకు యోగనిద్రలో ఉండి, తిరిగి కార్తీక శుద్ధ ఏకాదశి నాడు ఉత్థానము చెందును కావున, దీనిని "ఉత్థాన ఏకాదశి" అని కూడా పిలుస్తారు. పీఠాధిపతులు, యతీశ్వరులు, మునులు ఈ వ్రతమును ఎంతో భక్తి శ్రద్ధలతో,ఆహార నియమాల తో చేయడం జరుగు తున్నది.కార్తీక శుద్ధ ఏకాదశి లేదా "ఉత్థాన ఏకాదశి" లేదా ప్రభోదనైకాదశి" అంటారు. ప్రబోధనైకాదశి నాడు విష్ణుమూర్తి క్షీరాబ్ధి నుండి బయలు దేరి "క్షీరాబ్ధి ద్వాదశి", "చిలుకు లేదా మదన ద్వాదశి", "యోగిని ద్వాదశి" నాడు విష్ణువు....లక్ష్మి. బ్రహ్మ మున్నగు వారి తో కలిసి బృందావనంలో ప్రవేశిస్తాడు. దీనిని క్షీరసాగరాన్ని మథించిన చిలికిన దినంగా వ్యవహరిస్తారు. అమదేర్ జ్యోతిషీ గ్రంథ ప్రకారం చాతుర్మాస్య వ్రత సమాపనదినం. విష్ణు మూర్తికి ప్రీతిపాత్రమైనది కార్తీక శుద్ధ త్రయోదశి. విష్ణువు శంకరుడిని పూజించిన దినం "వైకుంఠ చతుర్దశి". ఇది జాగరణ వ్రతం, ప్రతిమావ్రతం, లింగ వ్రతం, ప్రబోధ వ్రతాలకు ఉద్దీపితమైనది. "కార్తీక పౌర్ణమి" శివునికి ప్రీతిపాత్రం. ముక్కంటి త్రిపురాసుడిని హత మార్చిన దినం. పార్వతీ దేవి పాప పరిహా రార్థం శివారాధన చేసిన దినం. బౌద్ధులకు చాతు ర్మాస్య వ్రతారంభదినం. ఇలా ఐదు దినాలను పంచ పర్వాలుగా ఆచరించడం సనాతన సాంప్రదాయా చారం. దేవాలయా లలో మూల విరాట్టుల అభిషేకాలు, ప్రత్యేక అర్చనలు, పూజలు చేస్తారు. భక్తులు ఆలయాల మధ్య గల ఉసిరిక వృక్షం చుట్టూ సాంప్రదాయ ప్రదక్షిణలు ఆచరించి, ఉసిరికలను దానం చేసుకుని కార్తీక దామోదరునికి ప్రత్యేక పూజలొన రిస్తారు. మంగళ స్నానాలాచరించి, దొప్పలలో వెలిగించిన కార్తీక దీపాలను వదిలి పెడతారు.

# వీడిన మేఘాలు.. ఊపిరి పీల్చుకున్న రైతన్నలు..

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 31 :** ఆరుగాలం కష్టపడ్డ రైతన్నలకు మేఘాలు వీడి పోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. పూర్తిగా పొట్ట దశలతో పాటు చివరి దశలో పంట పొలాలు ఉండగా కొన్ని పొలాలు కోసి వరి కొనుగోలు కేంద్రాలకు తరలించారు. గత మూడు రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలు దీంతో తుఫాన్ మరో మూడు రోజులు ఉంటుందని వాతావరణ శాఖ నుంచి వార్తలు వెలుపడ్డాయి. దీంతో రైతన్నలకు గుండెల్లో రైళ్లు పరిగెత్తాయి. రెండు రోజులుగా వర్షాలు లేకపోవడం తో రైతన్నల్లో ఆనందం వెలివేరుస్తుంది. గత రెండు రోజులుగా కురిసిన వర్షాలతో చాలాచోట్ల వరి ధాన్యాలు తడిసిపోయాయి రెండు రోజులుగా ఎండ రావడంతో తడిసిన ధాన్యం కాస్త ఆరబెట్టేందుకు వీలు అయింది. అలాగే



చాలాచోట్ల పంట పొలాలు కోత దశలో నేలకొరిగాయి. మబ్బులు వెళ్లిపోవడంతో రైతన్నలు ధీమాతో ఉన్నారు. దీంతో రైతన్నల్లో ఆనందం వెలివేరుస్తోంది.

## నీటి సరఫరాకు బోర్ బిగింపు



**చురకలు విలేకరి,బీర్పూర్,అక్టోబర్ 31 :** బీర్పూర్ మండల కేంద్రంలోని 12వ వార్డులో గత వారం రోజులుగా నీటి బోర్ మోటర్ చెడిపోవడంతో స్థానికులకు నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడి ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఉప సర్పంచ్ హరీష్ వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో మాట్లాడి శుక్రవారం నూతన బోర్ మోటర్ బిగించేందుకు చర్యలు చేపట్టారు. నూతన మోటర్ బిగింపుకు కృషి చేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

## నిరుపేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలి



**చురకలు విలేకరి, రాయికల్, అక్టోబర్ 31 :** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేదలకు మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలని లయన్ డిస్టిక్ జి ఎల్ టి కోఆర్డినేటర్ ఎనుగుర్తి రమేష్ అన్నారు.శుక్రవారం రాయికల్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 20 మంది నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రానున్న నవంబర్ మాసంలో డయాబెటిక్ పై ప్రజలకు అవగాహన కల్పించి డయాబెటిక్ శిబిరాలు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ గుంటుక సురేష్,లయన్స్ క్లబ్ అధ్యక్షులు కొత్తపెల్లి రంజిత్, ప్రధాన కార్యదర్శి బొడ్డం అంజిరెడ్డి,డిసి బత్తిని భూమయ్య,మ్యాకల రమేష్, లయన్స్ క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,కొయ్యేడి మహిపాల్, కొమ్ముల ఆది రెడ్డి,కటకం కళ్యాణ్,ఎలిగేటి అనిల్, పారిపెల్లి శ్రీనివాస్,ఎర్ర సుమన్, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు మరువలేనివి



**చురకలు విలేకరి,మెట్పల్లి రూరల్,అక్టోబర్ 31 :** సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి పురస్కరించుకొని మండలంలోని వెంపేట్ గ్రామంలో శుక్రవారం పశు వైద్య,సవర్ధకశాఖ అధికారులు గ్రామ పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు.ఈ మేరకు దేశ ఐక్యతను చాటలా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అనంతరం జాతీయ సేవా పథకంలో భాగంగా జిల్లా పశువైద్య,సంవర్ధక శాఖ కోరుట్ల వారి ఆధ్వర్యంలో ఉచితంగా పశువైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి గాలి కుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమాన్ని జరూపగా జిల్లా పశువైద్య అధికారి డాక్టర్ బి.ప్రకాష్,డి. శ్రీనివాస్ కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డా.మనీషా పటేల్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ డా'ఎం.స్రవంతి,అసిస్టెంట్ ప్రొఫెసర్లు డా'గోపాలకృష్ణ,విశాల్ కుమార్,సురేష్,మల్లేష్,రవికాంత్ పశువైద్య సహాయక సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన రన్ ఫర్ యూనిటి

## -జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి,జగిత్యాల, అక్టోబర్ 31 :** జగిత్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకొని రన్ ఫర్ యూనిటిని నిర్వహించారు. ఈ సందర్భంగా 3కె రన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా స్థాయి పోలీస్ అధికారులు, విద్యార్థులు, క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, మరియు యువత ఉత్సాహంగా పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయం వద్ద ప్రారంభమైన ఈ ఐక్యత పరుగు న్యూ బస్టాండ్, ఆర్డీవో చౌరస్తా, ఓల్డ్ బస్టాండ్ మీదుగా మినీ స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశాన్ని ఒక తాటిపైకి తెచ్చిన ఐక్యత సూత్రధారి అని, ఆయన స్ఫూర్తితో అందరు సమాజంలో ఐక్యత, సామరస్యం నెలకొల్పాలన్నారు. ప్రతి పౌరుడు దేశ సమగ్రతను కాపాడే బాధ్యతను తీసుకోవాలన్నారు. రన్ ఫర్ యూనిటి కార్యక్రమం ద్వారా దేశ భక్తిని, ఐక్యతను ప్రజల్లో, యువతలో జాతీయతా భావం పెంపొందించడమే ప్రధాన ఉద్దేశ్యమన్నారు. శాంతిభద్రతల పరిరక్షణతో పాటు, జాతీయ స్ఫూర్తిని పెంపొందించడంలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఆరిఫ్ అలీ ఖాన్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు సైదులు, వేణు, సిలలు రవి, కరుణాకర్, ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, యువత పాల్గొన్నారు.



## కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో

# నూతన కార్యాలయాలు ప్రారంభం

**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, అక్టోబరు 31 :** కరీంనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలో నూతనంగా తీర్చిదిద్దిన ఏసీపీ (అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్) కార్యాలయం, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయం మరియు ఏసీపీ రైటర్ కార్యాలయాలను పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ఐపీఎస్ ఈ రోజు అధికారికంగా ప్రారంభించారు. ఇంతకుముందు కరీంనగర్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉన్న ఏసీపీ కార్యాలయాన్ని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ భవనంలోకి మార్చారు.ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ మరియు ఏసీపీ రైటర్ కార్యాలయాల కోసం ప్రత్యేక గదులను ఏర్పాటు చేసి,వాటిని ఆధునీకరించారు.




సీపీ గౌష్ ఆలం ఐపీఎస్ ఈ సందర్భంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి,లాంఛనంగా నూతన కార్యాలయాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ గారు మాట్లాడుతూ, నూతన కార్యాలయ భవనం ద్వారా ట్రాఫిక్ పోలీసు అధికారులకు మెరుగైన పని వాతావరణం లభిస్తుందని, తద్వారా వారు ప్రజలకు మరింత సమర్థవంతం గా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు.ట్రాఫిక్ పోలీసులు రోడ్డు నియమాలను అమలు చేయడంలో, అత్యవసర పరిస్థితుల్లో,రోడ్డు ప్రమాదాలు జరిగినపుడు మరియు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉంటూ పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తారని ఆయన అన్నారు. ట్రాఫిక్ పోలీసుల సేవలు విజిబుల్ పోలీసింగ్‌లో అత్యంత ముఖ్యమైనవని సీపీ ఈ సందర్భంగా గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు వెంకట రమణ,ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి,విజయకుమార్, యాదగిరిస్వామి, వేణుగోపాల్, శ్రీనివాస్ జి లతో పాటు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్లు ఖరీముల్లా ఖాన్, రమేష్ మరియు ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ప్యారిస్ అమ్మాయి.. తెలంగాణ అబ్బాయి.. ధూంధాంగా పెళ్లి

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట,అక్టోబర్ 31 :** కులాలు వేరు.. ప్రాంతాలు వేరు..దేశాలు వేరు.. అయినా మనసులు కలిశాయి. ఇంకేముందీ.. ఇద్దరు ఒక్కటయ్యారు. అమ్మాయి..ఇక్కడి అబ్బాయికి.. హిందూ సంప్రదాయ ప్రకారం ఒక్కటయ్యారు. ఈ పెళ్లి రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం తిమ్మాపూర్ గ్రామంలో అబ్బాయి ఇంటి వద్ద శుక్రవారం ఘనంగా ధూమ్ దాంగా జరిగింది.అమెరికాలో ప్రేమించుకున్న ఈ జంట...పెళ్లికి అమ్మాయి తల్లిదండ్రులు ప్యారిస్ (ఫ్రాన్స్)కు చెందిన బెన్- నేత్ర బెన్,వచ్చారు తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బుచ్చగారి రాజుగౌడ్ లక్ష్మి దంపతుల ఏకైక కుమారుడు చైతన్యతో ప్యారిస్ (ఫ్రాన్స్)కు చెందిన బెన్-నేత్ర బెన్,ప్రథమ పుత్రికతో శుక్రవారం బంధుమిత్రుల గ్రామస్తుల సమక్షంలో ఎంతో వైభవంగా పెళ్లి జరిగింది,తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బుచ్చగారి రాజు గౌడ్ లక్ష్మీల కుమారుడు ఉన్నత చదువుల కోసం ప్యారిస్ వెళ్లారు.అక్కడే ఉద్యోగం సంపాదించారు.ఉద్యోగంలో చేరాడు



ప్యారిస్కు చెందిన సాన్వి(ఇమేన్ బెన్) అనే యువతితో ప్రేమలో పడ్డారు. ఇద్దరి మనసులు.. భావాలు కలిశాయి. ఇక పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఇరు కుటుంబాలు కూడా అంగీకారం తెలిపాయి దీంతో పెళ్లి వేడుక అబ్బాయి స్వగ్రామమైన తిమ్మా పూర్‌లో తన ఇంటి వద్ద శుక్రవారం జరిగింది.పెళ్లి తెలుగు సంప్రదాయాల ప్రకారం చేశారు. కట్టుబొట్టు తెలుగు దనం ఉట్టిపడేలా ఆమె అలకరిం చుకుంది. తెలుగు సైతం కొంచెం కొంచెం మాట్లాడుతున్న సాన్వి (ఇమెన్ బెన్) ఇక్కడి సంప్రదాయం బాగుందని ఆమె ఆనందం వ్యక్తం చేశారు.



# మా ప్యానల్ దే భారీ విజయం



## -కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు

**చురకలు విలేఖరి,కరీంనగర్, అక్టోబర్, 31 :** అన్ని వర్గాల ప్రజలు.. అన్ని సంఘాలు, ఉద్యోగులు రిటైర్డ్ ఉద్యోగులు ప్రతి ఒక్క అర్బన్ బ్యాంకు మెంబర్ సహకారము.. మద్దతుతో భారీ మెజార్టీతో మా ప్యానల్ విజయం సాధిస్తుందనీ కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలోనే అర్బన్ బ్యాంకును ఒక రోల్‌మోడల్ గా తయారు చేస్తామని హామీ ఇచ్చారు.మంత్రులు పొన్నం ప్రభాకర్ తుమ్మల నాగేశ్వరరావు విప్ ఆది శ్రీనివాస్ ఆశీస్సులు తీసుకొని అన్ని వర్గాల మద్దతు కూడగట్టుకున్నామని పేర్కొన్నారు.శుక్రవారం ఉదయం కరీంనగర్ కాశ్మీర్ గడ్డలోని మహిళా డిగ్రీ కాలేజ్ గ్రౌండ్లో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థుల గెలుపు కోసం రాజేందర్‌రావు ప్రచారం నిర్వహించారు.వాకర్స్,మహిళలు,ఉద్యోగులు, రిటైర్ ఉద్యోగులు,ముస్లిం మైనార్టీలు, పలు సంఘాల ప్రతినిధులను కలిసి తమ ప్యానెల్ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.అస్తవ్యస్తంగా మారిన అర్బన్ బ్యాంకును ఆధునీకరిస్తామని ప్రక్షాళన చేస్తామని ఒక ఛాన్స్ ఇచ్చి చూడాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాజేంద్ర రావు మాట్లాడుతూ కరీంనగర్లో మార్పు కోసం అర్బన్ బ్యాంక్ ఎన్నికల్లో చారిత్రాత్మక తీర్పుతో చరిత్ర సృష్టించబోతున్నామని అర్బన్ బ్యాంకు మెంబర్స్ సహకారంతో భారీ మెజార్టీతో మా ప్యానల్ విజయం సాధించబోతున్నామని పేర్కొన్నారు. అర్బన్ బ్యాంకు భవిష్యత్తు తమ ప్యానెల్ గెలుపు పైన ఆధారపడి ఉందన్నారు. మార్పు కోసం వివాదాల నుంచి విశ్వాసం పైపు నడిపించేందుకు తమ ప్యానెల్ అర్బన్ బ్యాంక్ మెంబర్లు గెలిపించేందుకు మెంబర్స్ డిసైడ్ అయిపోయారని పేర్కొన్నారు.గతంలో పనిచేసిన పాలకవర్గ పలు అనేక వివాదాలతో బ్యాంకును అస్తవ్యస్తంగా తయారు చేశారని బ్యాంకులో రాజకీయ జోక్యం పెచ్చుమీరిందని ఆందోళన వ్యక్తం చేశారు. ఖాతాదారులు ఇన్వెస్టర్లు సభ్యుల రక్షణ.. విశ్వాసానికి కేరాఫ్ అడ్రస్ గా నిలవాల్సిన బ్యాంకు రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారిందన్నారు. మా పాలకవర్గం గెలిచిన అనంతరం బ్యాంక్ ప్రక్షాళనకు నడుంబిగిస్తామని ఆధునీకరిస్తామని డిజిటలైజేషన్ చేస్తామని హామీ ఇచ్చారు. ఖాతాదారులు విశ్వాసాన్ని నమ్మకాన్ని నిలబెడతామని వారికి రక్షణ ఉంటామని పేర్కొన్నారు.అర్బన్ బ్యాంక్ మెంబర్లు మార్పును కోరుకుంటున్నారని ఆ మార్పు మా ప్యానల్ తోని సాధ్యమవుతుందని నమ్ముతున్నారని మంచి మెజార్టీతో గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని రాజేందర్రావు తెలిపారు. గత పాలకవర్గాల్లో పని చేసిన వారు మళ్లీ ముందుకు వచ్చి ఓట్లు అడుగుతున్నారని వారు ఎన్నికలను నిలిపివేసి తగాదాలు పెట్టుకొని ఆరోపణలు చేసుకొని మళ్లీ మభ్యపెడుతున్నారని అన్నారు. వారికి ప్రజల నుంచి అర్బన్ బ్యాంక్ మెంబర్ల నుంచి ఎలాంటి మద్దతు లేదన్నారు. తమ ప్యానల్ అభ్యర్థులను అందరూ ఆశీర్వదించాలని రాజేందర్రావు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అర్బన్ బ్యాంకు ప్యానల్ అభ్యర్థులు మూల వెంకట రవీందర్ రెడ్డి, ఇ లక్ష్మణ్ రాజు, అనురాసు కుమార్, వజీర్ అహ్మద్, ఉయ్యాల ఆనందం, చిందం శ్రీనివాస్, నార్ల శ్రీనివాస్, మన్నె అనంత రాజు, మునిఫల్లి ఫణిత, దామెర శ్రీలత రెడ్డి కాంగ్రెస్ నాయకులు అనంతుల రమేష్ ముస్లిం మైనార్టీ నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**చురకలు విలేకరి,జగిత్యాల, అక్టోబర్ 31 :** జగిత్యాల పట్టణంలోని మార్కండేయనగర్కు చెందిన దగ్గు లక్ష్మికి సీఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.60. వేల చెక్కును శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ లబ్దిదారురాలికి అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.